# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం । 25 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 9




## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**భువనగిరి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన 21 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖ 14, ఎంప్లాయిమెంట్ శాఖ 3, పంచాయతీరాజ్, విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, చేనేత శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఓటరు దరఖాస్తులను మార్గదర్శకాలకు లోబడి వేగంగా పరిష్కరించాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




**భువనగిరి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):**
ఓటరు దరఖాస్తులను మార్గదర్శకాలకు లోబడి వేగంగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా జిల్లా కలెక్టర్లకు సూచించారు.సోమవారం ఆయన రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో సమీక్షిస్తూ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, రెండవ ఓటరు జాబితా సవరణ పెండింగ్ దరఖాస్తులు, జిల్లా ఎన్నికల ప్రణాళిక రూపకల్పన, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు 6,7,8 నిర్దేశిత సమయంలోగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని, వీటిపై ఈ.ఆర్.ఓ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఎన్నికల నిమిత్తం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన మౌళిక వసతులు ఉన్నాయా, లేవా పరిశీలించాలని, యువత, దివ్యాంగులు, మహిళల కోసం ప్రత్యేక మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.అమరేందర్, ఎసిపి శివరాంరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి...

## విష జ్వరాలు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలిః కలెక్టర్



**సూర్యాపేట సెప్టెంబర్ 25 మనం ప్రతినిధిః** వర్షకాలం కావడంతో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అధనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని జిపిలు, మున్సిపాలిటీలలో రోజువారి పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు జరగాలని, విష జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందుల కొరత లేకుండా చూసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుండి 49 ధరఖాస్తులు ప్రజలనుండి అందాయని, వాటిలో భూ సమస్యలపై 35, ఇతర శాఖలకు సంబంధించి 14 ధరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ సురేష్‌కూమార్, పిడి కిరణ్‌కూమార్, డిపిఓ యాదయ్య, సిపిఓ వెంకటేశ్వర్లు, డిఎఓ రామారావు నాయక్, డిహెచ్ఓ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలిః డీఎస్పీ



**సూర్యాపేట టౌన్**
**సెప్టెంబర్ 25 మనం న్యూస్ః**
విగ్నేషుని చతుర్థిలో భాగంగా నవరాత్రుల అనంతరం నిర్వహించే నిమజ్జన వేడుకలను ప్రజలు, భక్తులు ప్రశాంతంగా ఇతరులకు ఇబ్బంది కలుగనీయకుండా జరుపుకోవాలని డీఎస్పీ నాగభూషణం అన్నారు. సోమవారం ఈ నెల 27న నిర్వహించే గణపతి నిమజ్జనప్రదేశం మినీ ట్యాంక్‌బండ్ పరిసరాలాను మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... నిమజ్జన వేడుకలలో భాగంగా వినాయక కమిటీ సభ్యులు పోలీసుల సూచనలు తప్పక పాటించాలని, ప్రజలకు, ట్రాఫిక్‌కు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ప్రవర్తించిన వారిపట్ల చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పోలీసుల సూచనలు పాటించాలిః ఎస్పీ




**సూర్యాపేట సెప్టెంబర్ 25 మనం ప్రతినిధిః** గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలు జిల్లాలో ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహుకులు చేపట్టాలని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గణనాధుని నిమజ్జనం చేసే ప్రదేశంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సంబంధిత అధికారలు సమన్వయంతో కలిసి విధులు నిర్వహించాల ని, ప్రజలు పోలీసుల సూచనలు తప్పకపాటించాలని అన్నారు. హోరెత్తించే డిజెలు, బాణా సంచాలను నిషేధించడం జరిగిందని, సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో ట్రాఫిక్ ఏలాంటి అంతరాయం కలిగించకూడదని, మహిళలను, ఇతరులనేవ్వరిని అగౌరవపర చకూడదని, మతసామరస్యానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని, నీటి ప్రవాహం, లోతట్టు ప్రాంతాలకు వెళ్లకూడదని, శోభాయాత్రలో చిన్నపిల్లలు ఉండకుండా చూసుకోవాలని, నిమజ్జన సమయంలో సెల్‌ఫోన్‌లో సెల్ఫీలు తీసుకోకూడదని, విద్యార్థులు, యువత ఆదర్శంగా ఉండాలని, వివదాలకు పోకూడదని పేర్కొన్నారు.

**పోలీస్ గ్రీవెన్స్‌డేకు 10 పిర్యాధులు**

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్‌డేకు 10 పిర్యాధులు అందాయని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజల నుండి అందిన ఆర్జీలను సంబంధిత అధికారులు అర్హతమేర పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పోషణ వారసులపైనే ఉంటుందని, వారిని ఇబ్బందులకు గురి చేసినట్లు తమకు పిర్యాధు అందితే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. హోంగార్డు శాఖలో విధులు నిర్వహిస్తున్న సక్రు నాయక్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఎస్పీ మృతునికి సంతాపం తలెపి పోలీస్ సంక్షేమం నుండి తక్షణ ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబ సభ్యలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు, డీఎస్పీ నాగభూషణం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మళ్ళీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

### – పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి



**హుజూర్‌నగర్, సెప్టెంబర్ 25, మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. 32 బూత్ కమిటీల ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాలో జరిగింది. సోమవారం పట్టణ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అధికారం బీఆర్ఎస్ పార్టీదే నని ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని నాయకులు, కార్యకర్తలు సైనికులా పనిచేయాలని ప్రతికార్యకర్త 100 ఓట్లను ఛాలెంజ్‌గా తీసుకుని ప్రతిఓటు బీఆర్ఎస్ కారు గుర్తుకు పడేలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సింగ్ వెంక టేశ్వర్లు, కెవిఎల్ఎన్‌రెడ్డి, అట్లూరి హరిబాబు, గోల్డ్ పిచ్చయ్య, పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, యరగాని గుర్వయ్య, గుండా ఫణికుమారి, జక్కుల శంభయ్య, కొమ్ము శ్రీను, దొంగరి మంగమ్మవీరారెడ్డి, ములకలపల్లి రాంగోపి, చిలకబత్తిని సౌజన్య ధనుంజయ, కుంట ఉపేంద్రసైదులు, వీర్లపాటి గాయత్రిభాస్కర్, ముఖ్యనాయకులు సోమగాని ప్రదీప్, బెల్లంకొండ అమర్, యడ్ల విజయ్, తండు హరికృష్ణ, మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరెడ్డి, వార్డు ఇంఛార్జ్‌లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నాయకుడు యుగేంధర్ జన్మదినవేడుకలు



**తుంగతుర్తి సెప్టెంబర్ 25 మనం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేంధర్‌రావు జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే గాదరి కిషోర్ నివాసంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొపగాని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుగేంధర్‌రావు తల్లి గుజ్జ పూలమ్మ చేతుల మీదుగా భారీ కేకును కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక రామాలయం ప్రాంగణం నందు ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నధాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుడిపాటి సైదులు, రాములు గౌడ్, యాదగిరి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సంతోష్, బిక్షం, వెంకన్న, రవికూమార్, ఆశోక్, నారాయణ, నాగమల్లు, శివ, ప్రసన్న, ప్రసాద్, సూరయ్య, రామాచార్యులు, తదితరులు పాల్గోన్నారు.

## ఓటరు దరఖాస్తులను మార్గదర్శకాలకు లోబడి వేగంగా పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)



అధికారి నాగిరెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాన్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ సునంద, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా రవాణా అధికారి సురేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా యువజన అధికారి ధనుంజయ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శేఖర్ రెడ్డి, నాగలక్ష్మి, ఇ.డి. ఎస్.సి. కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా ఫైర్ ఆఫీసర్ అశోక్, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, తహశీల్దార్లు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి: చైర్‌పర్సన్

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 25 మనం న్యూస్:** ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణానికి హానికలిగించకుండా చూడాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని 7వ వార్డులో ఎంఎఎం ఉన్నత పాఠశాలలో కమీషనర్ రామాంజుల రెడ్డితో కలిసి విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకం, పరిసరాల శుభ్రత, మున్సిపాలిటీ సిబ్బంది ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించే విధానం వంటి విషయాలను చర్చించారు. అనంతరం విద్యార్థుల చేత స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుంభం రేణుక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక దేవి, ఈఇ శివప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## కోలాటం మహిళలకు చీరలు అందజేత



**తిరుమలగిరి సెప్టెంబర్ 25 మనం న్యూస్:** మండల పరిధిలోని మొండి చింత తండాలో కోలాటం వేసే మహిళలకు సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీ కాంత్ రాజ్ చీరలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడాల కరుణాకర్, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

## పెద్ద చెరువును పరిశీలించిన వైస్ చైర్మన్



**తిరుమలగిరి సెప్టెంబర్ 25 మనం న్యూస్:** పట్టణంలోని వినాయక నిమజ్జనం సందర్భంగా పెద్ద చెరువును, కట్టను సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, కమీషనర్ దండు శ్రీనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వినాయక నిమజ్జనం సమయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న ప్రహరీ గోడ పనులను పరిశీలించారు.

## స్వచ్ భారత్ దివాస్‌పై ప్రతిజ్ఞ



**తిరుమలగిరి సెప్టెంబర్ 25 మనం న్యూస్:** స్వచ్‌తాహీ ఇండియన్ స్వచ్ఛత లీగ్ సఫాయి మిత్ర సురక్ష షీవీర్‌లో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులతో స్వచ్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## అన్నదానం మహాదానం: రాజ్యసభ సభ్యుడు



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 25 మనం న్యూస్:** అన్నదానం మహాదానమని గణపతి ఉత్సవాలను ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించుకోవాలని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. సోమవారం వినాయక చవితి నవరాత్రి వేడుకలలో భాగంగా పట్టణంలోని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినవిగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభసభ్యుడు మాట్లాడుతూ..... ఉమ్మడి జిల్లాలతో పాటు పట్టణాన్ని ఎన్నడు లేని విధంగా సిఎం కేసిఆర్ పాలనలో మంత్రి జగదీష్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమాజాభివృద్ధికి ఎంతో సేవ చేస్తున్న గండూరి కృపాకర్‌పావనిలను అభినందించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండూరి కృపాకర్, కౌన్సిలర్ తాహేర్‌పాష, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బూరబాల సైదులు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, సాలయ్య, బిక్షం, మధు, శ్రీనివాస్, వెంకటేశ్, మృదులాగర్, కళ్యాణ్, సందీప్ తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకే పథకాలు



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 25 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇవ్వడం సరికాదని, ఇప్పటికైన అధికార పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తమ వైఖరిని మార్చుకోవాలని సిపిఐఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి విమర్శించారు. సోమవారం ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందించకుండా అన్యాయం చేస్తున్నారని, ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి అర్హులైన బహుజనులు, పేదలకు లబ్ధిచేకూరేలా చూడాలని, లేదంటే ప్రజా ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు ఇవ్వాలని చేసిన ధర్నాలో పోలీసులకు, ఆ పార్టీ కార్యకర్తలకు మధ్య వాగ్వివాదం జరిగి, తొపులాటకు దారి తీయడంతో కొందరికి స్వల్పగాయాలు అయ్యాయి. అనంతరం కలెక్టరేట్‌లోకి అనుమతినివ్వడంతో కలెక్టర్ వెంకట్రావుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు, యాదగిరిరావు, సైదులు, శ్రీరాములు, ఏకలక్ష్మీ, వెంకన్న, నరసింహారావు, సైదమ్మ తదితరులు పాల్గోన్నారు.

## మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

**హుజూర్‌నగర్,సెప్టెంబర్25,మనంన్యూస్ః** తెలంగాణ మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శీలం సూర్యపేట జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో 23మండలాల్లో అనేక మండలాలలో చెరువులు కుంటలు కబ్జాలకు గురవుతున్నాయని వాటిని వెంటనే గుర్తించి ట్రెన్స్ కొట్టించాలని, అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టలు మత్స్య పారిశ్రామిక అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో 5వేల కోట్లు నిధులు కేటాయించి ఖర్చు చేస్తామని హామీ ఇవ్వాలని, ఎన్నకల ముందే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎన్సీడీసీ ఎన్ఎఫ్డిబీల ద్వారా 2వ విడత రుణాలుగా 1000కోట్లు, 64ఎకరాల సంక్షేమ పథకాలు 90శాతం సబ్సిడి తో అందించాలన్నారు. ప్రతి మత్స్యకార సోసైటికి రూ. 10లక్షలు ప్రతి మార్కెటింగ్ కో ఆపరేటివ్ సోసైటికి, మహిళ సోసైటికి రూ. 5లక్షల చొప్పున ఆర్థిక సహకారం అందించి సోసైటీలు స్వతంత్రంగా వృత్తి వ్యాపారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలన్నారు. మత్స్య వృత్తిలో ఆకస్మాత్తు ప్రమాదంతో మరణించిన వారికి రూ. 10లక్షలు ఇవ్వాలని, ప్రతి సోసైటికి నగదును అకౌంట్లో వేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకనబోయిన శేఖర్, పోషనబోయిన హుస్సేన్, పోలబోయిన శ్రీను, ఎంకటి, నర్సింహరావు, నాయకులు సైదులు, హుస్సేన్‌మియా, వెంకటేశ్వర్లు, దస్తగిరి, వెంకటరాములు, లింగయ్య, పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**పెన్‌పహాడ్ సెప్టెంబర్ 25 మనం న్యూస్ః** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని విగ్రహదాత సూర్యాపేట 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక అన్నారు. సోమవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆదర్శ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు రేణుకాను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఆద్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవ దృకృదం అలవాటు పడుతుందని, గ్రామాలలో స్నేహపూర్వక వాతవరణం నెలకొల్పబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీశైలం, అంజయ్య, ఉదయ్, సంజీవరెడ్డి, రాంరెడ్డి, రంగారెడ్డి, సురేందర్‌రెడ్డి, రాజు, జానీ, శేఖర్, శరత్, శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సస్యశ్యామలం

**పెన్‌పహాడ్, సెప్టెంబర్25(మనం న్యూస్)ః** కాంగ్రెస్ పార్టీ 60సంవత్సరాలు అధికారంలో ఉన్న అభివృద్ధికి నోచుకోలేదని ఎంపీపీ నెమ్మది బిక్షం అన్నారు. సోమవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రన్ని అన్ని రంగాల్లో ఆదర్శనంగా నిలుపుతున్న ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడోసారి సీఎంను చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి పెన్‌పహాడ్ మండలనికి సాగు నీటిని తెచ్చి బీడు పడి ఉన్న నెలలకు కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి పెన్‌పహాడ్ మండలానికి సాగు నీటిని తెచ్చి బీడు పడి ఉన్న నెలలకు కాళేశ్వరం జలాలు ఇచ్చి సస్యశ్యామలం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మండలానికి అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచడం జరిగిందన్నారు.




ఈకార్యక్రమంలో తహసిల్దార్ మోహన్‌రెడ్డి, ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, సింగిల్ విండో ఛైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, నాతల జానకిరాంరెడ్డి, ఎంపీవో నరేష్, ఎంఈవో రవి, ఏఓ కృష్ణ సందీప్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ రిజర్వేషన్ బిల్లు ఒక నాటకం




**హుజూర్‌నగర్,సెప్టెంబర్25,మనంన్యూస్ః** భారత జాతీయ మహిళా సమాఖ్య ఆద్వర్యంలో దేవరం సుజాత అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహిళ సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సృజన పాల్గొని మాట్లాడుతూ... పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించామని, బిజేపీ ప్రభుత్వం ఒక ఎన్నికల ఎత్తుగడతోనే మహిళ బిల్లుని తీసుకొచ్చామని, మహిళ ఓట్ల కోసం మహిళ బిల్లుపాస్ చేశారని, గత 30సంవత్సరాల నుండి గీతా ముఖర్జీ ఆధ్వర్యంలో పార్లమెంట్‌లో ఎంపిగా 7సంవత్సరాలుగా, వరుసగా పోటీ చేసి మహిళా బిల్లు అమలు కమిటీలో చైర్మన్‌గా పనిచేసిన గీతా ముఖర్జీ ఆమె పోరాటం విలువ కట్టలేనిది జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాల్లో జిల్లాల్లో విస్త ృతమైన మహిళ ప్రజాభిప్రాయ సేకరణ చేసి సంతకాల సేకరణలు చేసి నిరాహార దీక్షలు చేసి చాలా ఉద్యమాలు చైతన్యపరిచి మహిళ హక్కుల కోసం మహిళ రక్షణ, ఆస్తి హక్కు కోసం పోరాటం రూపకర్తగా ఉన్నటువంటి గీతా ముఖర్జీ పేరు పెట్టకపోవడం కేంద్రప్రభుత్వం సిగ్గుపడాలని నాని శక్తి అని పేరు పెట్టి ఉద్యమకర్త గీత ముఖర్జీ పేరు పెట్టకపోవడం శోచనీయమని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా మహిళ సమాఖ్య కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, పట్టణ కార్యదర్శి ఎల్లావుల ఉమా, దేవరం లక్ష్మి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికి గృహలక్ష్మి, దళితబంధు కేటాయించాలని అఖిలపక్షం ధర్నా

**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్25(మనం న్యూస్)ః** జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో అర్హులైన పేదలందరికి గృహలక్ష్మి, దళితబంధు కేటాయించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహంచారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్, బీఎస్పీ జిల్లా నాయకుడు బుడిగ మల్లేష్, సీపీఎం జిల్లా నాయకులు వజ్జె శ్రీను, న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు బొడ్డు శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మెరపాక సత్యం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు శీగ



నసీర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్యగౌడ్, అఖిలపక్షం నాయకులు రత్నం, లక్ష్మాజి, ఎల్లెంల అవిలయ్య, జీడి నాగరాజు, బొడ్డు వెంకట్, చెర్కపల్లి లక్ష్మణ్, బాలరాజు, వెంకన్న, శంకర్, ఉజిత్, మహేష్, బాలయ్య, మహేష్, శేఖర్, కటమయ్య, అంజయ్య, నాయకులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలి

**పాలకీడు,సెప్టెంబర్25, మనంన్యూస్ః** విఘ్నేశ్వరుడు ప్రజలందరిని చల్లగా చూడాలని, పాడి పంటలు, వృత్తి వ్యాపారులు, పరిశ్రమలు దినదినాభివృద్ధి చెందుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పుట్టకోట యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ప్రత్యేక పూజలు నిర్వహించి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కొండ శ్రీనివాస్‌గౌడ్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని ఆయన ప్రారంభించారు. ప్రజలందరికి భక్తిశ్రద్ధలతో, పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమ కులమతాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కొత్తపల్లి సుందరయ్య, బొజ్జ నవీన్, మీసాల నాని, మీసాల గామయ్య, కమల్‌హాసన్, మనిక్యారావు, తదితరులు పాల్గొన్నారు.



## డిజేలు నిషిద్దంః సిఐ

**సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 25 మనం న్యూస్ః** వినాయకుని నిమజ్జన వేడుకలలో భాగంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శోభాయాత్రలో డిజేలకు అనుమతిని నిషేదించినట్లు పట్టణ పోలీస్ అధికారి రాజ శేఖర్ అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని డిజే సౌండ్ నిర్వహకులతో పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... శోభాయాత్ర, నిమజ్జన వేడుకలలో డిజేలకు ఏలాంటి అనుమతులు లేవని, పెద్దపెద్ద శబ్దాల వలన కాలుష్యం ఏర్పడి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజల నుండి విజ్ఞప్తులు రావడంతో నిషేదించడం జరిగిందన్నారు. గణేష్ ఉత్సవ వేడుకలు ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.



# నల్గొండ పట్టణ అభివృద్ధికి 87 కోట్ల రూపాయల విడుదల

**వెల్లడించిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

**నల్గొండ ,సెప్టెంబర్ 25 (మనం ప్రతినిధి) :** నల్లగొండ పట్టణంలో వివిధ అభివృద్ధి పనుల కొరకు, %+ూ =\ చీూ..747 స్%.25/09/2023 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 87 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు నల్గొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తెలియచేశారు. ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు, పురపాలక శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు కి, జిల్లా మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలియజేశారు.పట్టణంలోని 48,వార్డులలో వివిధ అభివృద్ధి పనులుసీసీ రోడ్లు,డ్రైనేజీల, పార్కు ల అభివృద్ధి వాటర్ వర్క్స్..తదితర పనులకు కొరకు 55 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. డీఈఓ ఆఫీస్ నుండి కేశరాజు పల్లి వరకు మీడియన్ సెంట్రల్ లైటింగ్, చెట్ల పెంపకం కొరకు అదనంగా 18 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు.వివేకానంద స్టాచ్యూ నుండి పెద్ద బండ వరకు.. మీడియన్, సెంట్రల్ లైటింగ్, ఫుట్పాత్ ల నిర్మాణం.. డ్రైనేజీ నిర్మాణం కొరకు అదనంగా 14 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు.మొత్తం 87 కోట్ల రూపాయలు తాను దత్తత తీసుకున్న నల్లగొండ అభివృద్ధి కొరకు.. ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి , పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గారికి జిల్లా అభివృద్ధి ప్రదాత గుంటకండ్ల జగదీశ్ రెడ్డి కి తాను జీవితాంతం రుణపడి ఉంటానని. నల్లగొండ అభివృద్ధికి అడిగినన్ని నిధులు కేటాయించి.. నల్లగొండను సుందర నందనవనంగా అభివృద్ధి పరుస్తు.. తనకు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యే ను చేసి..అభివృద్ధిలో భాగస్వామిని



చేసినందుకు కెసిఆర్ గారికి సర్వదా కృతజ్ఞుడనని... తెలియచేసారు.

# సొంత గూటికి చేరుకున్న కుంభం



**వలిగొండ, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. గత రెండు నెలల క్రితం ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన కుంభం తిరిగి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీలో ప్రాధాన్యత దక్కడం లేదు అనే కారణంతో తిరిగి కాంగ్రెస్ లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. అందులో భాగంగానే సోమవారం సాయంత్రం పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి అనిల్ కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్తేజం చోటుచేసుకుంది. ఏది ఏమైనా అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావడం శుభ పరిణామమేనని పలువురు అంటున్నారు.

# బ్లాక్ కమిటీ యూత్ అధ్యక్షుడిగా శేషిరెడ్డి నియామకం

**పాలకీడు,సెప్టెంబర్25,మనంన్యూస్:** బ్లాక్ కమిటీ యూత్ అధ్యక్షుడిగా పాలకీడు మండలానికి చెందిన తీగల శేషిరెడ్డిని నియమిస్తున్నట్లు జిల్లా బ్లాక్ కమిటీ అధ్యక్షులు మహేష్‌గౌడ్, మండల బ్లాక్‌కమిటీ అధ్యక్షులు నాగిరెడ్డి తెలిపారు. సోమవారం పట్టణ ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియమక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, మోతిలాల్, జితేందర్‌రెడ్డి, మీసాల ఉపేందర్‌లు



పాల్గొన్నారు.

# గురుకుల విద్యాలయాలలో కార్పొరేట్ స్థాయి విద్య

**- రెండవ జిల్లా స్థాయి క్రీడలు ప్రారంభం**
**- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

**నల్లగొండ సెప్టెంబరు 25 ( మనం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నూతన గురుకులాలు ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు విద్యను అందించడంతో పాటు మెరుగైన వసతులు కల్పించడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ (టీఎంఆర్ ఈఐఎస్) రెండవ జిల్లా స్థాయి క్రీడా పోటీలను సోమవారం ఆయన స్థానిక మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో లాంచనంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో మైనార్టీలు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా 204 గురుకులాలను ఏర్పాటు చేసి 1లక్ష20వేల మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడం జరుగుతుందన్నారు. మైనార్టీల స్థితిగతులు విద్య ద్వారానే మారుతాయన్న ఆలోచనతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో గెలుపు, ఓటమిలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ షాహిన్ షేక్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆరు మైనార్జీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగాని రమేష్ గౌడ్, మైనార్జీ నాయకులు అహ్మద్ కలీం, సయ్యద్ హాషం, బషీర్, ఏకేఖాన్. స్థానిక కౌన్సిలర్ ఆనందకుమార్, ఆర్ఎల్పీ విష్ణుమూర్తి, డీఐవో ఫరీద్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమం

**తిరుమలగిరి, సెప్టెంబర్25(మనం న్యూస్):** తిరుమలగిరి మున్సిపాలిటిలోని అంబేద్కర్‌నగర్ శ్రీగణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, నాయకులు సంకెపల్లి నరోత్తమ్‌రెడ్డి, మహేశ్వరం సందీప్‌నేత, కందుకూరి బాబు, త్రిశూల్, బోండ్ల జగన్, బోడ పవన్ కిషోర్‌రెడ్డి, రమేష్, గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వినాయకునికి కుంకుమ పూజ



**తిరుమలగిరి, సెప్టెంబర్25(మనం న్యూస్):** మున్సిపాలిటి కేంద్రంలో ఆర్యవైశ్యసంఘం నిర్వహించే గణపతి నవరాత్రుల పూజ సందర్భంగా మహిళలందరూ కలిసి వినాయకునికి సోమవారం కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలందరూ పాల్గొన్నారు.

# నాణ్యతండాలో ఒకరి హత్య

**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్25(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం నాన్యతండాలో ఒక గిరిజనుడు హత్యకు గురైన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెల్పిన వివరాల ప్రకారం........నూతనకల్ మండలం హేమ్లాతండాకు చెందిన చాంప్ల(38) నాణ్యతాండ వద్ద బొగ్గు బట్టీలు పెడుతున్నారు. రాత్రి బోగ్గు బట్టి వద్ద



భార్య అరుణ, కుమారుడు ధనుష్‌తో కలిసి నాణ్యతండా ఆవాసం పూజా తండా వద్ద బొగ్గుబట్టిల కాపలా కోసం వచ్చి అక్కడ పడుకొని ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు చాంప్లను హత్య చేశారు. ఉదయం హత్య విషయం వెలుగులోకి వచ్చింది. చాంప్లను భార్య అరుణ, అరుణ ప్రియుడు మరి కొంత మంది కలిసి హత్య చేశారని చాంప్లా తల్లి జక్కి అర్వపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. జక్కి ఫిర్యాదు మేరకు నాగారం సీఐ శివశంకర్, ఎస్ఐ అంజిరెడ్డిలు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సూర్యాపేట నుండి డాగ్స్ స్కాడ్ కూడా ఆధారాల కోసం తీసుకొచ్చి గాలించారు. హత్యకు వివహేతర సంబందమే కారణమని గిరిజనులు ఆరోపిస్తున్నారు.

# మహిళ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల హర్షం

**హుజూర్‌నగర్, సెప్టెంబర్25, మనంన్యూస్:** ఎన్నో దశాబ్దాలుగా మహిళ రిజర్వేషన్ బిల్లు కోసం ఎదురు చూస్తున్న వేళ ప్రస్తుత పార్లమెంట్ సవ రావే శా లలో మహిళలకు చట్టసభలలో 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ఆమోదం తెలపడం పట్ల నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు జంగం అఖిలా హర్షం వ్యక్తం చేశారు. చట్టసభలలో మహిళలకు 33శాతం రి జ రో ్వ షన్ ల కై పార్లమెంట్‌లో బిల్లు తేవడాన్ని హర్షిస్తూ, అన్ని రాజకీయ పార్టీలు మహిళ బిల్లుకు ఆమోదం తెలిపి వచ్చే ఎన్నికల్లో మహిళ రిజర్వేషన్ అమలయ్యేలా చూడాలన్నారు.



# మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నల్గొండ జిల్లా ఎమ్మెల్సీకోటి రెడ్డి

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 25 మనం న్యూస్):** నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీ మూడో వార్డు నందు గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడో వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ ఆహ్వానం మేరకుమహా అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి మరియు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ పాండురంగారెడ్డి నందికొండ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు, నాయకులు నేతలతో కలిసి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ నాగ శిరీష మోహన్ నాయక్,ఒకటో వార్డు కౌన్సిలర్ మంగ్త నాయక్,నాలుగో వార్డ్ కౌన్సిలర్ రమేష్ జీ,ఆరో వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి



విక్రమ్,సీనియర్ నాయకులు కొప్పిశెట్టి నరసింహారావు(చిన్ని) లింగాల పెద్దులు,రిటైర్డ్ ఉద్యోగి సత్యనారాయణ రాజు, దుర్గాప్రసాద్ ,మధుసూదన్, సిద్ధి వినాయక కమిటీ సభ్యులు సూర్య,శివ సాయి, అనిల్,నాగార్జున, రాకేష్,కోమల్ బాబి,కస్తూరిమ్మ,నాగమణి భవాని లక్ష్మి,నవరత్న కుమారి వార్డు సభ్యులు భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న రాజగోపాల్ రెడ్డి

**మర్రిగూడ,సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** మర్రిగూడకు చెందిన పగడాల శంకరయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ సోమవారం రోజు మరణించడం జరిగింది.సమాచారం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే బీజేపీ జాతీయ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే మర్రిగూడ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రామదాస్ శ్రీనివాస్ తో పడాల



శంకరయ్య కు ఇద్దరు కూతుర్లకు ఒక్కరికి లక్ష రూపాయలు చొప్పున రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని హామీఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, చిలువేరు వెంకటేష్, శ్రీరాములు, అంజయ్,.మధు,నాగేష్,చంద్రయ్య,పెద్ద అంజయ్య, గ్యార గోపాల్,పరుశురామ్ రామలింగం,రఘు,పల్ల వెంకటయ్య,రాజేందర్,ఎలిమినేటి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్.బీజేపీ పార్టీలకు షాక్. కుర్మేడు. గొల్లపల్లి. ప్రశాంత పూరి తాండలనుంచి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 200 కుటుంబాలు

**చింతపల్లి సెప్టెంబర్ 24(మనం న్యూస్):** నేడు చింతపల్లి మండలం లోని.కుర్మేడు. గొల్లపల్లి. ప్రశాంత పూరి తాండలనుంచి నేడు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ గారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అందరూ కష్టపడి పనిచేయాలని కార్యకర్తలను కోరారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవ్ రెడ్డి.మండల పార్టీ అధ్యక్షులు నాగబుషన్. ఎంపీపీ భవాని-పవన్. వైస్ ఎంపీపీ యాదగిరి గౌడ్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్.దొంతినేని వెంకటేశ్వర రావు. నెరడుగొమ్ము మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ. చందంపేట అధ్యక్షుడు బధ్య నాయక్.పి ఏ పల్లి అధ్యక్షుడు ఎల్లయ్య యాదవ్.చింతపల్లి మండల కార్యనిర్వాహక



అధ్యక్షుడు నర్సింహారెడ్డి. జిల్లా కాంగ్రెస్ నేతలు వెంకటయ్య గౌడ్.గోవర్ధన్ రెడ్డి.యుగేందర్ రెడ్డి. రవి నాయక్.హరి నాయక్.దొతి రెడ్డి.మల్లెపల్లి వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్.నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ.%చీూఖ×% నియోజకవర్గ అధ్యక్షుడు కుమార్ నాయక్.కుర్మేడు మాజీ ఎంపీటీసీ శ్రీశైలం. శేఖర్. యువజన కాంగ్రెస్ నేతలు శేఖర్ గౌడ్.రహీమ్. మధు నాయక్.వసంత్. ఫుల్ సింగ్.ఉన్నారు

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయకు నివాళి



**చింతపల్లి సెప్టెంబర్ 25(మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంలోని 35వ బూతు లో బూతు అధ్యక్షులు మోరా వెంకటరమణ ఆధ్వర్యంలో భాజపా నాయకులు దీన్ దయాల్ జీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు మాట్లాడుతూ...........అంతోద్యయ పథకం ద్వారా చిట్ట చివరి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సూచించిన మార్గదర్శకుడన్నారు.రాజకీయాల్లో మానవతా దృక్పథంతో ఉండాలని సూచించిన మహనీయులు భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అలాంటి మహనీయుల అడుగుజాడల్లో మనమంతా ముందుకు సాగాల న్నారు . ఆశయసాధన కోసం మనమందరం కూడా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్ ,,బూతు అధ్యక్షులు రాపర్తి సతీష్,కుందేళ్ళ శ్రీశైలం,,కొప్పుల మహేష్ గౌడ్, రజాపురోహిత్ భవానీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

## -గోలి ప్రభాకర్

**నకిరేకల్, సెప్టెంబర్ 25,(మనం న్యూస్):** అంగన్వాడీ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేసి,కనీస వేతనం 26,000/రూ. చెల్లించేందుకు తగు చర్యలు తీసుకోవాలి అని బిజేపీ ఎస్సీమోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు.నకిరేకల్ పట్టణం లో గత 15 రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సోమవారం నాడు ఉదయం సమ్మె స్థలి వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ... దేశంలో ఐసిడిఎస్ ప్రారంభించి అర్ద శతాబ్ది ఉత్సవాలు జరుపుకునే రోజులు దగ్గర పడుతున్న కూడా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదు అని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు లేకుండా చేసి అందరిని పర్మినెంట్ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా తీరని అన్యాయం చేస్తూ వచ్చిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అంగన్వాడీ ఉద్యోగుల పాత్ర కీలకం అని అన్నారు.అంగన్వాడీ సంఘాలు గత నెల ఆగష్టులో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, సంబందించిన మంత్రితో ఉద్యోగ సంఘాలతో




చర్చలు జరిపింది. చర్చల అనంతరం కొన్ని అంశాలపై నిర్ధిష్టమైన హామీలు ఇచ్చారు, కానీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూడా నిర్లక్ష్యం వహిస్తూ,అంగన్వాడీ ఉద్యోగులకు అన్యాయం చేయాలని చూస్తున్న సందర్బంగా సమ్మెకు ముందుకు వచ్చారని తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వనికి హామీలు ఇవ్వడం, తరువాత మోసం చేయడం అలవాటే అని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్ లు వెంటనే నెరవేర్చాలని లేకపోతే, రాబోయే ఎన్నికలలో ఉద్యోగులు అధికార పార్టీని ఓడిస్తారని చెప్పారు. అంగన్వాడి సమ్మెకు సంఘీభావం తెలుపుతూ,సమ్మెకు పూర్తి మద్దతుగా ఉంటామని అవసరం అయితే రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకెళ్లి ప్రత్యక్ష ఆందోళన లో కూడా పాల్గొంటామని గోలి ప్రభాకర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా డాకయ్య, బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి తాటికొండ రాములు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి శ్రీనివాస్ ,పట్టణ ఎస్సీమోర్చా అధ్యక్షులు చినేని జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# "ఈకే వైసీ నమోదు చేయించుకోవాలి



**చింతపల్లి సెప్టెంబర్ 25 (మనం న్యూస్):**

గ్రామాలలో ఉండే ప్రతి ఒక్కరూ తమ రేషన్ కార్డు సంబంధించి ఈ కేవైసీ వేలిముద్ర ప్రక్రియను నమోదు చేయించుకోవాలని తాసిల్దార్ మమ్మద్ హర్షద్ పేర్కొన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల రేషన్ డీలర్లతో సోమవారం ప్రత్యక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సకాలంలో అందించడానికి లబ్ధిదారులందరూ ఈ కేవైసీ రేషన్ కార్డులో వేలిముద్రల ప్రక్రియను నమోదు చేసుకునేందుకు సహకరించాలన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



**అడవిదేవులపల్లి ,సెప్టెంబర్ 25, (మనం న్యూస్ ):** ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రం లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించినారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చిన అధికారం లోకి వచ్చిన నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆశాల సమస్యల పరిష్కరించాలని ఎన్నో రకాలుగా వినతి పత్రాలు,ధర్నాలు చేసి అలసిపోయామని కాని తమ సమస్యలను పరిష్కరించకుండా పాలకులు దాట వేసుకుంటూ కాలయాపన చేయడం వలన చివరిగా సమ్మె ప్రకటించడం జరిగిందని వారు తెలిపారు.ఈ సందర్భంగా ధర్నా లో పాల్గొన్న పలువురు ఆశ వర్కర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ కార్యకర్తలు గత 32 సంవత్సరాల నుండి ఆశా వర్కర్లుగా ప్రజలకు సేవ చేస్తున్నామని కాని మాకు నామమాత్రంగా 9000 నామమాత్రపు పారితోషకం ఇస్తూ పాలకులు వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని అన్నారు.వీరితో గ్రామాలలో ఉన్నటువంటి వ్యాధుల పరిశీలన ,టీబీ పేషెంట్ల పరిశీలన, ఎయిడ్స్ రోగుల పరిశీలన ,గర్భిణీ స్త్రీల గుర్తింపు ఇంకా ప్రభుత్వాలకి సంబంధించిన వివిధ కార్యకల ాపాలను మాతో చేయిస్తున్నారు కానీ ఇచ్చే వేతనం కాడికి వచ్చేటప్పటికి చాలా తక్కువగా ఇస్తున్నటు వంటి పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వం ఇప్పటికైనా మా సమస్యల గురించి పరిశీలించి కనీస వేతన చట్టం ప్రకారం ఆశ వర్కర్ల కు 18000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా నాయకులు బండారి కళావతి, సంధ్య, సుజాత, ఉషారాణి, భాగ్యమ్మ, జానకమ్మ, నాగేంద్రమ్మ,భవాని.,బంగారి,శాంత, సావిత్రి, రోజాబాయ్,జయమ్మ, కళావతి,పద్మ నాగలక్ష్మి, నాగమణి,లక్ష్మి. ఝాన్సీ,పద్మ పాల్గొన్నారు.

## 13వ రోజు రిలే నిరాహార దీక్ష పట్టించుకోని ప్రభుత్వం




**మనం న్యూస్ నాంపల్లి :** నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో నాంపల్లి రెవిన్యూ డివిజన్ కావాలని రిలే నిరాహార దీక్ష 12వ రోజు కొనసాగుతా ఉంది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూలి ప్రభుత్వం మొండి వైఖరిని వీడి తక్షణమే అన్ని అర్హతలు కలిగిన నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ చేయాలని పాత తాలూకా కేంద్రమైన నాంపల్లికి అన్ని అర్హతలు ఉన్నాయని ఇక్కడ నాంపల్లి మండలంలో అత్యధికంగా ఉన్న గిరిజన జీవితాలని సంస్కృతిని దెబ్బతీసే విధంగా ఈ ప్రభుత్వం చూస్తుందని అలా చూస్తూ ఉంటే ఊరుకోమని ఈ సందర్భంగా హెచ్చరించారు చండూరులో కలపకుండా యధావిధిగానైనా కొనసాగించాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు లిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదెపాక వేలాద్రి, సిపిఐ మండల కమిటీ సభ్యులు ఏనుగుల మహేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు మద్దతు తెలిపిన గాదపాక మరియమ్మ, ఎదుళ్ళ పార్వతమ్మ, వంగూరు వీరమ్మ, గాదేపాక రవి తేజ, ఏదుళ్ళ రాములమ్మ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష



**మునుగోడు సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మాధగొని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను ప్లకార్డు ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి మున్సిపాలిటీ, 30 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాలలు ప్రభుత్వం ప్రకటించే వరకు రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తానని తెలిపారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు..!



**మిర్యాలగూడ సెప్టెంబర్ 25 (మనం న్యూస్) :** మిర్యాలగూడ పట్టణంలోని 18వ వార్డు సుందర్ నగర్ లో గుంజ శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణేషుని వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ తో కలిసి ఆయన మాట్లాడారు. గణేష్ నవరాత్రులను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వేడుకను చేస్తూ సంస్కృతి, సాంప్రదాయాలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ రాంబాబు, గుంజ ఏడుకొండలు పాల్గొన్నారు.

## సాగర్ లో రోడ్డు పనుల కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే భగత్



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 25 మనం న్యూస్):** అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు విజయ విహార్ అతిథిగృహం సమీపంలోని నిమ్మల రాములు విగ్రహం నుండి విజయకుమార్ ఇంటి వరకు నూతన రోడ్డు పనుల కు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నోముల భగత్ కుమార్ విజయ్ విహార్ కాలనీవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 70 సంవత్సరాలలో ఈ కాలనీ వైపు ఏ నాయకుడు కన్నెత్తి చూడలేదని, ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం ఈ కాలం కి సీసీ రోడ్డు పది రోజులలో పూర్తవుతుందని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. గడచిన సంవత్సరాలలో ఈ కాలనీలో నివసించే వారంతా దౌర్భాగ్య పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతూ కాలం వెళ్లదీశారని ఇక ఆ సమస్య పది రోజుల్లో పరిష్కారమై కాలనీవాసులంతా సుఖసంతోషాలతో ఉండవచ్చునని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ మాటల ప్రభుత్వం ఎంత మాత్రం కాదని ఇది ముమ్మాటికీ చేతల ప్రభుత్వమని ఆయన కాలనీవాసులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఊర జడ్పిటిసి అబ్బిలి కృష్ణారెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్మన్ కర్ణ అనూష శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ మందా రఘువీర్ బిన్నీ, బి ఆర్ ఎస్ రాస నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్ రమావత్ మంగతా నాయక్, నాయకులు కాటు కృష్ణ, శీలం వెంకటయ్య, యూత్ అధ్యక్షులు హర్ష, కండెల వెంకటేశ్వర్లు, విజయ విహార్ కాలనీవాసులు ఈ రోడ్డు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యే భగత్ కుమార్ తో మాట్లాడుతూ మా తాతల, తండ్రులు ఈ రోడ్డు రాదని నిత్యం బాధపడే వారని బి ఆర్ఎస్ ఎమ్మెల్యేగా మా కాలనీకి వేస్తున్న నూతన రోడ్డు తో ఇక మా బాధలు తొలగిపోయాయని కాలనీ వాసులంతా ముక్తకంఠంతో ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్



**చిట్యాల, సెప్టెంబర్ 25(మనం న్యూస్ ):** చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నన్నూరి రాంబాబు రెడ్డి తండ్రి నన్నూరి యాకూబ్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి పార్థిక దేహాన్ని పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో కర్నాటి ఉప్పల్ రెడ్డి , మే0డే సైదులు , గంట శ్రీనివాస్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని దర్శించిన పండు స్వామి



**మనం న్యూస్ హాలియా :** నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఎర్రవరం పండు స్వామి విఘ్నేశ్వరుని వేడుకున్నారు గణేష్ నవరాత్రి ఉత్సవాల భాగంగా హాలియా ఆర్యవైశ్యుల ఆహ్వానం మేరకు సోమవారం హాలియా సాగర్ రోడ్ లో గల ఆర్యవైశ్య సంఘం వినాయకుని దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆర్యవైశ్య సంఘం సభ్యులు పండు స్వామిని సన్మానించారు పండు స్వామి వినాయకుని దగ్గరికి వచ్చిన భక్తులందరినీ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో చిట్టిప్రోలు వెంకటేశ్వర్లు చీదల్ల లింగయ్య కొండూరు వెంకటేశ్వర్లు పాంపాటి శ్రీనివాసులు యాద ఈ దయ మంచుకొండ వెంకన్న ప్రభాకర్ గణేష్ వెంపటి శ్రీనివాసులు కృష్ణ పొదిల్లా ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు కిరాణా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



**వలిగొండ, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో సోమవారం ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో’ వలిగొండ పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాలేజీ విద్యార్థులతో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. భువనగిరి నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు బొల్లెపల్లి వినయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పెండింగ్ లో 5, 300 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ లో ప్రభుత్వం విఫలమైందని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నియోజకవర్గ స్థాయిలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి, ఉదయ్, అరుణ్, అనిల్, సుమన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ లో రోడ్డు పనుల కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే భగత్



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 25 మనం న్యూస్):** అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు విజయ విహార్ అతిథిగృహం సమీపంలోని నిమ్మల రాములు విగ్రహం నుండి విజయకుమార్ ఇంటి వరకు25 లక్షల రూపాయలతో నూతన రోడ్డు పనుల కు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నోముల భగత్ కుమార్ విజయ్ విహార్ కాలనీవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 70 సంవత్సరాలలో ఈ కాలనీ వైపు ఏ నాయకుడు కన్నెత్తి చూడలేదని, ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం ఈ కాలం కి సీసీ రోడ్డు పది రోజులలో పూర్తవుతుందని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. గడచిన సంవత్సరాలలో ఈ కాలనీలో నివసించే వారంతా దౌర్భాగ్య పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతూ కాలం వెళ్లదీశారని ఇక ఆ సమస్య పది రోజుల్లో పరిష్కారమై కాలనీవాసులంతా సుఖసంతోషాలతో ఉండవచ్చునని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ మాటల ప్రభుత్వం ఎంత మాత్రం కాదని ఇది ముమ్మాటికీ చేతల ప్రభుత్వమని ఆయన కాలనీవాసులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఊర జడ్పిటిసి అబ్బిలి కృష్ణారెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్మన్ కర్ణ అనూష శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ మందా రఘువీర్ బిన్నీ, బి ఆర్ ఎస్ రాస నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్ రమావత్ మంగతా నాయక్, నాయకులు కాటు కృష్ణ, శీలం వెంకటయ్య, యూత్ అధ్యక్షులు హర్ష, కండెల వెంకటేశ్వర్లు, విజయ విహార్ కాలనీవాసులు ఈ రోడ్డు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యే భగత్ కుమార్ తో మాట్లాడుతూ మా తాతల, తండ్రులు ఈ రోడ్డు రాదని నిత్యం బాధపడే వారని బి ఆర్ఎస్ ఎమ్మెల్యేగా మా కాలనీకి వేస్తున్న నూతన రోడ్డు తో ఇక మా బాధలు తొలగిపోయాయని కాలనీ వాసులంతా ముక్తకంఠంతో ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

# దళిత బంధు పథకం, ఎయిమ్స్ కాంట్రాక్టు ఉద్యోగాల నియామకాల్లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్.
- ఎంపీపీ సుధాకర్ గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం.
- పలు కీలక సమస్యలను లేవనెత్తిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు.



**బీబీనగర్: సెప్టెంబర్25, (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఆయా శాఖల అధికారులు పాల్గొని, అభివృద్ధి కార్యక్రమాల నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా బీబీనగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్ లు పలు కీలక సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, డిప్యూటీ తహసీల్దార్ సోమేష్, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా దళిత బంధు కేటాయింపు, అర్హులైన వారికి మెండిచేయి

**- బీబీనగర్ ఎంపీటీసీ-2 గోలి నరేందర్ రెడ్డి.**



**బీబీనగర్: సెప్టెంబర్25, (మనం న్యూస్) :**మండల కేంద్రంలో దళిత బంధు పథకం కేటాయింపులో అధికార పక్షం ప్రజాప్రతినిధులు ఏకపక్షంగా వ్యవహరించి అర్హులైన దళితులకు మెండి చేయి చూపారని బీబీనగర్ ఎంపీటీసీ-2 గోలి నరేందర్ రెడ్డి సభ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించి నిజమైన అర్హులకు దళిత బంధును కేటాయించాలని ఆయన కోరారు.

## ఎయిమ్స్ కాంట్రాక్టు ఉద్యోగాల నియామకాల్లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలి - ఎంపీటీసీ టంటం భార్గవ్

స్థానిక ఎయిమ్స్ లో కాంట్రాక్టు ఉద్యోగుల నియామకాల్లో గుత్తేదారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పేదల నుంచి దాదాపు రెండు మూడు లక్షలు వసూలు చేస్తూ ఉద్యోగంలో చేర్చుకుంటున్నట్లు బీబీనగర్ ఎంపీటీసీ-3 టంటం భార్గవ్ ఆరోపించారు. ఈ విషయంపై చర్యలు తీసుకోకుంటే బాధితులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎయిమ్స్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీపీ సుధాకర్ గౌడ్ స్పందిస్తూ ఎయిమ్స్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అక్రమాలకు పాల్పడుతున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వ హాస్టల్ భవనం అక్కడక్కడా శిధిలమైన పరిస్థితుల్లో పునరుద్ధరణ నిర్మాణ పనులు చేపట్టకుండా నెలకు దాదాపు రూ. 62 వేలు అద్దె కడుతూ ప్రైవేటు భవనంలోకి మార్చడంపై అవివేకమని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హాస్టల్లో పునరుద్ధరణ పనులు చేపట్టి, ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు.

# వర్మీ కంపోస్ట్ తయారి పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**నల్గొండ సెప్టెంబర్ 25( మనం న్యూస్ ) :** తడి, పొడి, హానికర చెత్త ను వేరు చేయడం అదేవిధంగా చెత్తతో వర్మి కంపోస్టు తయారు చేయు విధానంపై సోమవారం మున్సిపల్ శాఖ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. రిసోర్స్ పార్కులో స్వచ్ఛత సేవ కార్యక్రమం లో భాగంగా సోమవారం న్యూ స్కూల్ విద్యార్థులను నల్లగొండ పట్టణంలోని పానగల్ దగ్గర గల రిసోర్స్ పార్క్ కు తీసుకువెళ్లి అవగాహన కలిగించారు. హానికరం చెత్తను ఇన్సిడెంటల్ తో ఎలా ఆఫ్ చేస్తారు, తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, మనోహర్ పర్యావరణ ప్రేమికుడు సురేష్ గుప్తా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 26,116 రూపాయలు పలికిన గణపతి లడ్డూ



**నకిరేకల్, సెప్టెంబర్ 25,(మనం న్యూస్):**నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో స్థానిక భగత్ సింగ్ యువజన మండలి అధ్వర్యంలో గణేషుని నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంలో గ్రామ ప్రజలు అందరూ సమిష్టిగా పాల్గొని,నిర్వహించిన వేలంలో 26,116/ రూపాయలకు గంగుల చిన్న యల్లయ్య దక్కించుకున్నారు. ఈ సందర్భంగా యువజన మండలి అధ్యక్షుడు దేశబోయిన యూగేందర్ మాట్లాడుతూ...గణేషుని లడ్డూ ఎంతో ప్రత్యేక విశిష్టత తో కూడుకున్నది అని,తీసుకున్న వారికి సకల లాభాలు కలుగుతాయి అని అన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం లడ్డూ అత్యధిక ధర పలికింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు యూగేందర్,సైదులు,వెంకటాచారి, శివ, సంతోష్, శేఖర్, రాంబాబు,సందీప్, జలేందర్,సాయి, యువజన మండలి సభ్యులు,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమం




**త్రిపురారం, సెప్టెంబర్ 25 మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలో మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమం త్రిపురారం మండల కేంద్రంలో మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు అధికారులు నాయకులు గ్రామంలోని పురవీధులలో మట్టిని సేకరించారు పర్యావరణాన్ని కలుషితం చేయొద్దని నేల తల్లిని కలుషితం చేసినట్లయితే రాబోవు తరాలకి స్వచ్ఛమైన వాతావరణాన్ని స్వచ్ఛమైన నీటిని అందించలేమని గ్రామస్తులకు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో లిస్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డిలి, ఎంపీ ఓ భిక్షం రాజు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేంద్రకుమా,ర్ లతోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు హాల్ నిర్మాణం



**త్రిపురారం, సెప్టెంబర్ 25 మనం న్యూస్:** త్రిపురారం మండలం కేంద్రంలో జడ్పిటిసి నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు హాల్ నిర్మాణం త్రిపురారం మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు హాల్ నిర్మాణానికి అంచనా విలువ 4 లక్షల 30 వేల రూ"తో శంకుస్థాపన చేశారు. జడ్పిటిసి భారతి%ఌ% భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి లి"ముఖ్య అతిథులుగాలి మండల లిఆరోగ్యశాఖ అధికారి శంకర్ నాయక్లి మండల ఎంపీపీ లిఅనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి ,లి త్రిపురారం గ్రామ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ చిలుముల శ్రీను, త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిముడిమల్ల బుచ్చి రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిట్టు రవి పాల్గొన్నారు.

## భువనగిరిలో నూతనంగా ప్రారంభమైన టచ్ మొబైల్స్ షోరూం

**భువనగిరి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలో నూతనంగా ప్రారంభం జరిగిన టచ్ మొబైల్స్ నీ సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడాల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కొలుపుగా అమరేందర్, పట్టణ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, జడ్పిటిసి బీరు మల్లయ్య, ఎంపీపీ నరాల నిర్మల వెంకట స్వామి, కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు తదితరులు నూతన షోరూం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. షోరూం యజమాని నక్కల చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ టచ్ మొబైల్స్ లో కొన్న కస్టమర్లకు అతి తక్కువ ధరలో మొబైల్ ఫోన్స్, ఎల్ఈడి టీవీలు ఇవ్వగలమని, మా దగ్గర బజాజ్ ఈఎంఐ 0శాతం ఉంటుందని, అన్ని రకములైన ఫైనాన్స్




సౌకర్యం కలదని, లక్ష రూపాయలు వరకు ఈఎంఐ ఫెసిలిటీ ఇవ్వగలమని, మా దగ్గర తీసుకున్న కస్టమర్లకు అతి తక్కువ ధరలలో వస్తువులను పొందగలరని, ఒకసారి మా షో రూమ్ కి విచ్చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

## హాలియా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం



**హాలియా :** గుర్రంపోడ్ మండలం మక్కపల్లి గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలు కాంగ్రెస్, బీజేపీ పార్టీలని వీడి బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై నేడు హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లినాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ గారిలి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది పార్టీలో చేరిన వారు బిజెపి మండల ఉపాధ్యక్షుడు నారోజు వెంకటాచారి, నారుమళ్ళ బిక్షమయ్య, విజయ్ కుమార్, ప్రవీణ్ వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ వజ్జ ధనంజయ, సర్పంచులు బద్రి యాదయ్య, బాల మల్లయ్య, మర్రి అనిత సైదులు, నాయకులు వెలుగు శంకర్, కామర్ల రాములు, తరి రమేష్, వెంకటేష్,మల్లేష్, యాదయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతుల రుణాలు మాఫీ చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన కొంపల్లి గ్రామస్తులు

**మునుగోడు సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని కొంపల్లి గ్రామం కెనరా బ్యాంకులో రైతులు తీసుకున్న రుణాలు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన ఇప్పటివరకు రైతు రుణాలు మాఫీ కావట్లేదని కొంపల్లి గ్రామ సర్పంచ్, జాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పెద్దలు,గ్రామ ప్రజలు,వివిధ గ్రామల రైతులంతా కలిసి సోమవారం రోజున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే మా కొంపల్లి కెనరా బ్యాంక్ రైతుల యొక్క రుణాలను మాఫీ చేయకపోతే ఇక ముందు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బ్యాంకు సిబ్బందిని, ప్రభుత్వాధికారులను హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలమకన్నె వెంకట్ రెడ్డి,ఎంపీటీసీ చాపల మారయ్య,ముక్కెన అప్పారావు,వివిధ గ్రామాల రైతులంతా పాల్గొనడం జరిగింది.



## బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు



**బీబీనగర్: సెప్టెంబర్25, (మనం న్యూస్) :** మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు గోళి పింగల్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు నారగోని మహేష్ గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు అక్బర్, ఉపసర్పంచ్ దస్తగిరి, నాయకులు గోలి సంతోష్ రెడ్డి, మస్తాన్ పాల్గొన్నారు.

## జనావాసాల నడుమ నుండి హాని చేసే కంపెనీని తొలగించాలని కలెక్టర్ కు వినతిపత్రం

**భువనగిరి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఆర్.బి నగర్ లోగల బీడీలు, కారం, పసుపు అనే కుటీర పరిశ్రమలను తొలగించాలని సోమవారం రోజున కాలనీవాసులు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కుటీర పరిశ్రమ వలన చుట్టుప్రక్కల జనాలకు ఆస్తమా, అలర్జీ, దురద, కళ్ళమంట వంటి శారీరక వ్యాధులు వస్తున్నాయని, గతంలో అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది కానీ వారు నామాత్రపు చర్యలు మాత్రమే తీసుకున్నారని కాలనీ ప్రజలు వాపోయారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి జనావాసాల నడుమ నుండి హాని చేసే కంపెనీని తొలగించి ఆ కంపెనీని ఇండస్ట్రియల్ ఏరియా లోకి మార్చించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో నాయిని నర్సమ్మ , నాయిని కృష్ణ , గుండు బాలమ్మ , కాలేవర్ రాదా బాయి , తాల్లాపల్లి పద్మ , గోవర్ధన్, సూరనేని మధుసూదన్ రావు , పెంట వరలక్ష్మి , కె శైలేజ , కె సుమ ,



బాలరాజు, కాలేవర్ శ్రీనివాస్ , శ్రీకాంత్, గుండు క్రిష్ణా, కావ్య , రాజేష్, కస్తూరి లక్ష్మీనారాయణ, నామల రాజు, నామల వెంకటేష్ , జమున , బోడ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బంధు సమితి సభ్యులుగా అనుముల శ్రీనివాస్ రెడ్డి



**త్రిపురారం, సెప్టెంబర్ 25 మనం న్యూస్:** త్రిపురారం మండలం జిల్లా రైతు బంధు సమితి సభ్యులుగా త్రిపురారం మండల కేంద్రానికి చెందిన అనుముల శ్రీనివాస్ రెడ్డి జిల్లా మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డిలి జిల్లా నాయకులకి మండల నాయకులకి నా బాధ్యత నిర్వహిస్తారని బిఆర్ఎస్ పార్టీకి పని చేస్తానని తెలియజేశాడు.

# అర్హులైన రైతులకి వెంటనే రుణమాఫీ చేయాలి

**– బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సింగం లక్ష్మి నారాయణ**

**నల్గొండ సెప్టెంబర్ 25 (మనం న్యూస్ ) :** అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా రైతులు సోమవారం నల్గొండ లోని రాష్ట్ర పతి రోడ్డు లో గల కెనరా బ్యాంక్ ముందు రోడ్డు పై సింగం లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టినారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా లక్ష లో పు రుణమాఫీ ప్రకటించగా కెనరా బ్యాంక్ లో మాత్రం 6 వేయిలా అకౌంట్ లకి 26 అకౌంట్ లకే రైతు మాపి వచ్చిందని బ్యాంక్ యాజమాన్యం ని రైతులు అడగడానికి వచ్చిన సమాధానం చెప్పకుండా రైతు లని దుర్భషాలాడుతూ బ్యాంక్ నుండి ఎల్లగొట్టడం తో రైతు లు అగ్రహహిచారు ప్రతి రైతుకు రుణమాపీ %ఝ%ఐనట్టు మెసేజ్ వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిరోజు రైతులకు బ్యాంక్ యాజమాన్యం ఫోన్ చేసి ఋణం కట్టాలని లేదంటే జాపత్ చేస్తామంటూ వేడిస్తున్నారు అదేంటి అని రైతులు బ్యాంక్ రాగ బ్యాంక్ మెంజర్ నిర్లక్ష్యం గా సమాధానం చెప్తూ రైతు లను బ్యాంకు నుండి జెంటెస్ ప్రయత్నం చేయగా రైతులు ధర్నా చేసినారు ఈసందర్భంగా రైతులు మాట్లాడుతులు రైతులకు రుణమాపీ కాకా కొత్తరుణాలు ఇవ్వక బ్యాంకు యాజమాన్యం త్రిద్ర ఇబంధులకు గురించేస్తున్నారన్న దీనితో ఉన్నత అధికారులు స్పందించి కలెక్టర్ దృష్టికి తెలియజేయడం తో రైతులను మరియు బ్యాంక్



మెంజర్ ని కలెక్టర్ ఆఫీస్ కి పిలిచి వారం రోజులో అర్హు లైన రైతులందరికి రుణమాపీ చేపిస్తానని చెప్పి హామీ ఇవ్వడం తో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమం లో రైతులు రొయ్య అంజయ్య, రుద్రాక్ష రవి,ముత్తయ్య, యాదయ్య, లింగయ్య, నగేష్ తదితరులు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

## విద్యా నగర్ కాలనీ లో అన్నదాన కార్యక్రమం

**త్రిపురారం, సెప్టెంబర్ 25 మనం న్యూస్ :** త్రిపురారం మండల కేంద్రం విద్యా నగర్ కాలనీ లో అన్నదాన కార్యక్రమంలి విద్యా నగర్ యూత్. కమిటీ అధ్వర్యంలో వినాయక మండపం వద్ద సోమవారం నాడు మహా అన్నదానం కార్యక్రమం ఎంపీపీ అనుముల పాండమ్మ, సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి ప్రారంబించారు అన్నదాత జాదం శంకర్, వర్ష దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ అన్న దానం కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు బిట్టు రవి ఎంపీపీ సలహాదారు శ్రీనివాస్ రెడ్డి, యూత్ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది

## – స్వంత జాగ ఉండి ఇళ్లు కట్టుకుంటే రూ.3 లక్షలు సాయం చేద్దామని చెప్పి గృహలక్ష్మీ పథకం ప్రకటించారు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**మనం మోత్కూర్ :** స్వంత జాగ ఉండి ఇళ్లు కట్టుకుంటే రూ.3 లక్షలు సాయం చేద్దామని చెప్పి గృహలక్ష్మీ పథకం ప్రకటించారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. గృహలక్ష్మీ పథకంలో ఇళ్లు మంజూరైనమోత్కూరు మండలంలో 127 మందికి, మున్సిపాలిటీలో 136 మంది లబ్ధిదారులకు సోమవారం మోత్కూరులో ఆయన ప్రొసిడింగ్ కాపీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014కు ముందున్న ప్రభుత్వాలు ఇళ్లు కట్టుకుంటే ఏదో ఏ లక్ష రూపాయలు ఇస్తే ఆ ఇళ్లలో కూడా చాలా అవినీతి జరిగిందని, ఎన్నో ఫిర్యాదులు రావడంతో తుంగతుర్తి నియోజకవర్గంలో సీఐడీ విచారణ జరిగిందని, ఇలాంటి వాటిన్నింటిని దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ ప్రభుత్వ జాగల్లో ప్రభుత్వమే డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఆలోచన చేసి డబుల్ బెడ్ రూం ఇళ్లను ప్రకటించి మేనిఫెస్టోలో పెట్టారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా, మేనిఫెస్టోలో పెట్టకుండా అమలు చేసిన కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, రైతు బంధు, రైతు బీమా, గొర్రెల పంపిణీ, బతుకలమ్మ చీరెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ లాంటి పథకాల్లానే డబుల్ బెడ్ రూం ఇళ్లు కూడా కట్టించి ఇవ్వాలని భావించగా ఆస్థాయిలో వాటిని ముందుకు తీసుకెళ్లలేకపోయామని, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఆలోచన చేస్తే అది కూడా ఆడ బిడ్డ పేరునే ఇస్తే కుటుంబ బాధ్యత ఉండి ఆ ఇల్లునిలబడుతుందని భావించి పథకం ప్రారంభించారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసుకుని సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి 3 వేల ఇళ్లు ఇస్తామని చెప్పారని, మొదటి విడత వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేశారని, ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అన్నారు. దళిత బంధు కూడా నియోజకవర్గానికి 1100 యూనిట్లు ఇస్తే నియోజకవర్గంలోని మొత్తం దళిత జనాభాను దృష్టిలో పెట్టుకుని లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని, దశలవారీగా కొందరికి ఆరు నెలలకు, మరి కొందరికి ఏడాదికో రావచ్చని, కానీ అందరికీ దళితబంధు అయినా, బీసీ బంధు, గొర్రెల పంపిణీ, గృహలక్ష్మీ ఏ పథకమైనా వస్తుందన్నారు. అర్హులను కాదని, బీఆర్ఎస్ వాళ్ళనే ఎంపిక చేస్తున్నారని కొందరు అంటున్నారని, అర్హులైన లబ్ధిదారుల్లో బీఆర్ఎస్ వాళ్లు ఉండరా అని, బీఆర్ఎస్ కార్యకర్తలు అయితే వారికి పథకాలు ఇవ్వవద్దా అని ప్రశ్నించారు. నిన్న మొన్న కొంత మంది ఆరు పథకాలేవో ప్రకటించారని, ఆరు పథకాలు తెలంగాణలో ప్రకటిస్తే మీరు అధికారంలో ఉన్న రాజస్థాన్, చత్తీస్ ఘడ్, కర్ణాటకలో ఎందుకు అమలు చేయడం లేదని, ఆరు పథకాలు అర్హులైన వారికి అమలు చేయాలంటే ఏడాదికి రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేయాలన్నారు. రాష్ట్ర బడ్జెటే రూ.2.70 లక్షల కోట్లని, అది సాధ్యమయ్యేది కాదని, నమ్మి మోసపోతే ఎన్నికల్లో గట్టెక్కి అవతల పడితే మన బతుకులు బాగు చేసేవాడే ఉండదని తెలిపారు. 14 ఏళ్లు పోరాడి సాధించుకున్న తెలంగాణను ఎవడో ఊనుగండ్లోని చేతిలో పెడితే వాడి కళ్లలో ఊసు తీసుకోవడం తప్పితే సంక్షేమం, అభివృద్ధి చేసే పరిస్థితి ఉండదని, అవినీతి, అక్రమాలు పెరిగి మన బతుకులు ఆగమైతయని కేసీఆర్ పోటీ చేస్తే ప్రజలు ఆశీర్వదించి గెలిపించారని, దాంతోనే నేటి వరకు రాష్ట్రం సుభిక్షంగా ఉందని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఇలానే కొనసాగాలంటే కేసీఆర్ నే గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సోమల్లు, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగ శ్రీను, బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్, గృహలక్ష్మి లబ్ధిదారులు బీఆర్ఎస్ నాయకులు కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** ఆత్మకూర్(ఎం) మండలం టీ రేపాక గ్రామంలో సోమవారం రోజున ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ జెల్ది వేణుమాధవ్ తండ్రి మల్లయ్య రూ.45,000 మరియు ఏనూత్తూల ప్రభాస్ తండ్రి మత్స్యగిరికి రూ.20,000 రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, గ్రామ సర్పంచ్ ఏనూత్తూల ప్రమీల రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు యాస అంజిరెడ్డి, మండల్ నాయకులు కాబోజు భానుప్రకాష్, శ్రీనివాస్, మండల యూత్ సెక్రెటరీ జనరల్ యాస మహేందర్ రెడ్డి, విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు ఏనూత్తూల వంశీకృష్ణ , మరియు నాగస్వరం మత్స్యగిరి, ఏనూత్తూల భాస్కర్, గూడూరు వీరారెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, ఏనూత్తూల సోములు, తాటి పురుషోత్తం, సిరిపురం బంధయ్య, అలగోజు బిక్షం, ఏనూత్తూల మల్లయ్య, ఏనూత్తూల మత్స్యగిరి, ఏనూత్తూల మల్లేష్, గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా తన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా తన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బండారి సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మజ్జిగ నరేష్, ఆలేరు నియోజకవర్గం సంఘటన మంత్రి శ్రవణ్, టౌన్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, మండల నాయకులు పరకాల రాంబాబు, మద్దెల బాల నరసింహ, నరసింహారెడ్డి మణికంఠ, వినోద్త తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణిచేసిన ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనరసింహారెడ్డి



**మనం మోత్కూర్ :** మోత్కూర్ మండలంలోని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కబ్బడి, కోకో, అథ్లెంటిక్ రన్నింగ్ క్రీడలకు అండర్ 17 అండర్ 14 విభాగాలలో జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో స్థానిక మండల పరిషత్ అధ్యక్షురాలు రచ్చ కల్పన నార్మల్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి లు ప్రభుత్వ పాఠశాలకు చెందిన క్రీడాకారులకు తన సొంత ఖర్చులతో సుమారు 8000 రూపాయల స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించి జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయి వరకు ఎంపిక ఏ విధంగా కృషి చేసి ప్రభుత్వ పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పేదరికం చదువులకు క్రీడలకు అడ్డు రాదని విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాంతను పెంపొందించుకోవాలని విద్యార్థులకు అధ్యాపకులు నైపుణ్యత కలిగినటువంటి విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో ఉన్న విద్యార్థులకు విద్యార్థులను నైపుణ్యతను గుర్తించి ఉన్నత స్థాయికీ ఎదిగే విధంగా కృషి చేయాలన్నారు పేద విద్యార్థులకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తీపి రెడ్డి సావిత్రి మేఘారెడ్డి జిల్లా ప్రాదేశిక సభ్యురాలు గోరుపెల్లి శారద సంతోష్ రెడ్డి ఎంపీడీవో మనోహర్ రెడ్డి పీఈటీ రామానుజమ్మ మండల పరిషత్ సూపర్డెంట్ రామ్ రెడ్డి సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వి నియోజకవర్గ సెక్రటరీ జనరల్ గా బెజ్జనబోయిన మహేష్



**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** బి.ఆర్.ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం కమిటీ లో మండలంలోని మొరిపిరాల గ్రామ పంచాయతీ మదిరే చిన్నగూడెం చెందిన బెజ్జనబోయిన మహేష్ కి నియోజకవర్గ యువజన విభాగం సెక్రటరీ జనరల్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి నియోజకవర్గ అధ్యక్షులు గడ్డమీది రవీందర్ గౌడ్ కి మరియు సహకారం అందించిన మండల పార్టీ నాయకులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# త్రినేత్ర గోల్డ్ వర్క్స్ షాపు ఆధ్వర్యంలో అన్నదానం



**వేములపల్లి సెప్టెంబర్ 25( మనం న్యూస్ ):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్బంగా సోమవారం మండలం కేంద్రంలోని యన్ ఎస్పీ క్యాంపులో చత్రపతి శివాజీ గణేశ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు. గణనాథుని వద్ద త్రినేత్ర గోల్డ్ వర్క్స్ యజమాని కొండపర్తి త్రినేత్ర చారి ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం తన సొంత ఖర్చులతో భక్తులకు అన్నదానం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.